# 23

# 2 మరియు 3 యోహాను: క్రైస్తవ ఆతిథ్యంలో చేయవలసినవి, చేయకూడనివి

**శీర్షికలు**

యోహాను 2, 3 పత్రికలు రచయిత పేరున పిలువబడ్డాయి. వీటి రచయిత "ప్రియుడైన అపొస్తలుడని" ఆది క్రైస్తవ రచయితలు గుర్తుపట్టారు.

**పూర్వ చరిత్ర**

యోహాను సువార్త, 1, 2, మరియు 3 యోహాను పత్రికలు ఒకే రచయితచే వ్రాయబడియున్నట్టు రుజువుల వరుస నిరూపిస్తుంది. మొదట, యోహాను సువార్త, 1 యోహానులు ఒకే రచయితచే వ్రాయబడ్డాయి (యోహాను 1:1ని, 1 యోహాను 1:1తో పోల్చి చూడు). రెండు, అదే వ్యక్తి 1, 2 యోహాను పత్రికలను వ్రాశాడు: రెండు రచనలు ఒకే వృద్ధ వ్యక్తిచేత వ్రాయబడ్డాయి, రెండును జ్ఞానతత్వ సమస్యపై కేంద్రీకరించాయి (1 యోహాను: "నిత్య జీవము యొక్క నిశ్చయత" అనే వ్యాసంపై నోట్సు చూడు). ఆ రెండును ఒకే విధమైన పదాలు, ప్రయోగాలు వాడాయి. మూడు, ఒకే వ్యక్తి 2, 3 యోహానులను వ్రాశాడు (2 యోహాను 1, 12ను, 3 యోహాను 1, 13, 14లతో పోల్చి చూడు).

2, 3 యోహాను పత్రికలు రెండును వ్యక్తిగతమైన ఉత్తరాలే. మొదటి యోహాను పత్రికలో కవర్ చేయబడిన కొన్ని చర్చనీయాంశాలతో అవి డీల్ చేస్తున్నాయి. అవి ఒకే సమయంలో ఒకే స్థలంనుండి వ్రాయబడియుండవచ్చు: క్రీ.శ. 90 ప్రాంతంలో, ఎఫెసులో (యోహాను: "క్రీస్తు, దేవుని కుమారుడు" మరియు 1 యోహాను: "నిత్య జీవము యొక్క నిశ్చయత" అనే వ్యాసాలలోని నోట్సు చూడు) అవి కూడ 1 యోహానుతోనే పంపబడియుండవచ్చు. ఆది సంఘం యొక్క సన్నిహితమైన క్షణిక దర్శనాన్ని ఈ పత్రికలు మనకు యిస్తాయి.

రెండవ యోహాను "ఏర్పరచబడిన అమ్మకు" సంబోధించి వ్రాయబడింది. ఇది సంఘాన్ని సూచించడానికి అలంకార రూపం కావచ్చు (ఎఫెసీయులకు 5:23, 24, 29–32); కాని ఈ ఉత్తరంలో కన్పించే ప్రేమ పూర్వకమైన వ్యక్తిగత స్వరం ఆమె యొక క్రైస్తవ తల్లి అన్నట్టు విన్పిస్తుంది, ఆమె ఎఫెసుకు సమీపంలో నివసించియుండవచ్చు. "ఏర్పరచబడిన" *(eklekte)* లేక "స్త్రీ" (*kuria*) అనేవి వ్యక్తిగతమైన పేరు ("Electa" or "Cyria") అన్నట్టు కొందరు

చేయ ప్రయత్నిస్తారు. "ఏర్పరచబడిన అమ్మ" అనేది వ్యక్తి అయ్యున్నట్టయితే, క్రొత్త నిబంధనలో స్త్రీకి సంబోధించబడిన ఉత్తరం యిది ఒక్కటే అయ్యుంటుంది.

మూడవ యోహాను పత్రిక "గాయునకు" వ్రాయబడింది. క్రొత్త నిబంధనలో కనీసం ముగ్గురు "గాయులున్నారు" (అపొస్తలుల కార్యములు 19:29; 20:4, 5; రోమా 16:23). ఈ ముగ్గురిలో ఏ గాయుకు 3 యోహాను పత్రిక వ్రాయబడిందో మనకు తెలియదు, కాని ఈ గాయు విదితంగా ఒక మంచి క్రైస్తవుడు.

ఈ రెండు రచనలను కలిపే చర్చనీయాంశం – "ఆతిథ్యం." ఆతిథ్యమనేది క్రొత్త నిబంధన క్రైస్తవ్యంలో ప్రధానమైన భాగమైయుంది (హెబ్రీయులకు 13:1, 2). ప్రయాణ సౌకర్యాలు తక్కువగాను వెలుపల వసతి దుర్భరంగా ఉండే దినాల్లో ఆతిథ్యం చేయడం రెండంతల ప్రాముఖ్యతను చేరుకుంది. ఇలాంటి ప్రోత్సాహము, అక్కర కనుపరచడం ప్రత్యేకించి పయనించే సువార్తికులకు అవసరమైయుంది (మత్తయి 10:11–13 గమనించు). ఈ రెండు ఉత్తరాలను పొందినవారు తమ ఆతిథ్యానికి పేరుగాంచినవారై యున్నారు (3 యోహాను 5–8). ఈలాటి ఆతిథ్యం అబద్ధ బోధకులకు చేయకుండునట్లు "ఏర్పరచబడిన అమ్మగారికి" హెచ్చరించవలసిన అవసరం వచ్చింది (2 యోహాను 9–11). లోకం ఎక్కువ వ్యక్తిగతమైన సంబంధాలకు మొగ్గు చూపనట్టు రూపొందుతున్న లోకంలో, ఆతిథ్యాన్ని గూర్చి బైబిలు నొక్కి పలకడం చాల సరి క్రొత్తదిగా ఉంది.

**2 యోహాను పత్రికకు అవుట్‌లైన్**

I. యోహాను ఆరంభించాడు (1–3 వచనాలు).

II. యోహాను అభినందించాడు (4 వ.).

III. యోహాను ఆజ్ఞాపించాడు (5, 6 వచనాలు).
   A. ప్రేమించుటకు.
   B. లోబడుటకు.

IV. యోహాను హెచ్చరించాడు (7–11 వచనాలు).
   A. అబద్ధ బోధకులను గుర్తించు.
   B. అబద్ధమును నిరాకరించు.

V. యోహాను ముగిస్తాడు (12, 13 వచనాలు).

**2 యోహాను పత్రికనుండి పాఠాలు**

జ్ఞానతత్వవాదులు "అసలైన ఆధునికులు" ("original modernists") అనబడతారు. చారిత్రక వాస్తవాలను గాని, లేఖనం యొక్క నైతిక సూత్రాలను గాని అక్షరార్థంగా వారు అంగీకరించరు. మానవ ఆత్మ సంబంధమైన క్షేమానికి సంబంధించి అవసరమైన

సమస్తము లేఖనములయందు ఉన్నట్టు వారు నమ్మరు. విషాదకరంగా, దానికి వారి ఆధునిక నకిలీలుంటాయి.

తీవ్ర ఉత్తేజిత భావాలను నేడు పుట్టించునట్టు మాట్లాడేవారు అర్థం చేసికొనడానికి కష్టమైన "యాంటిక్రైస్ట్" అనే ఒక వింత వ్యక్తిని గూర్చి చెప్పుతారు. క్రీస్తు రాకడకు ముందు ఆలాటివాడు ఒకడు వస్తాడట. అయితే, వేల సంవత్సరాల తరువాత వచ్చే ఒక వ్యక్తిని గూర్చి తాను మాటలాడలేదని, తన కాలంలో ఉన్న - క్రీస్తును ఒప్పుకొనని జ్ఞాన తత్వవాదులను గూర్చి (Gnostics) మాట్లాడానని యోహాను స్పష్టం చేశాడు (7 వ.; 1 యోహాను 2:18, 19, 22; 4:1-6 చూడు).

వచనాలు 9-11లను మన హృదయంలోనికి తీసికోవాలి. మనం దోషాన్ని చూచి చూడనట్టు వెళ్లతామనే భావనను కలిగించడానికి మనం ఏమీ చేయకూడదు.

2 యోహాను 12 మరియు 3 యోహాను 13, 14లను ఆలోచించు. ఉత్తరాలు వ్రాయడంలో విలువ ఉంది (క్రొత్త నిబంధనలోని 21 ఉత్తరాలుచే అది రుజువు చేయబడింది), కాని కొన్ని సంగతులు ముఖా ముఖిగా శ్రేష్ఠంగా తెలియజేయనగును.

**3 యోహాను పత్రికనుండి అవుట్‌లైన్, పాఠాలు**

ప్రసంగం అవుట్‌లైన్ చూడు.

---

## ప్రోత్సహించడానికి తపాలా కార్డు (3 యోహాను)

బైబిల్లో అయిదు ఒక అధ్యాయపు రచనలున్నాయి: వాటిలో ఒకటి పాత నిబంధన (ఓబద్యా) మరియు నాల్గు క్రొత్త నిబంధన ఉత్తరాలు (ఫిలేమోను, 2, 3 యోహానులు, యూదా). ఆది భాషలో 3 యోహాను పత్రిక అన్నిటిలో చిన్నది. దీన్ని "ఉత్తరం" అనడం కంటే "పోష్టు కార్డు" అనాలని ఒకతను అన్నాడు. అపొస్తలుడైన యోహానునుండి 3 యోహాను పత్రిక గాయి అను తన స్నేహితునికి వ్రాసిన ఉత్తరప్రత్యుత్తరంలాంటిది. సన్నిహితమైన నోటులోని విషయం ముగ్గురు వ్యక్తులపై కేంద్రీకరించబడింది.

I. గాయు యొక్క అభివృద్ధి (1-8 వచనాలు).
    A. సత్యం కొరకైన పనివారిని ప్రోత్సహించుటయందు యోహాను నమ్ముతాడు.
        1. స్థానిక సంఘంలో జరుగుతున్నవాటిని బట్టి గాయు హృదయ రోగం గలవాడనడం నిస్సందేహం (9, 10 వచనాలు).
        2. ఆ సమస్యలను పరిష్కరించే ముందు, యోహాను తన స్నేహితుని ప్రోత్సహించుతున్నాడు.
            ఎ. గాయుపట్ల తన ప్రేమను వెల్లడిపరచాడు (1, 2, 5, 11 వచనాలు).
            బి. గాయు కొరకు ప్రార్థించాడు (2 వ.).

సి. అతడు గాయును మెచ్చుకున్నాడు (3–6ఎ వచనాలు). సాధారణంగా, "సత్యంలో నడుస్తున్నందుకు," మరియు ప్రత్యేకంగా, ప్రయాణంలో ఉన్న సువార్తికులకు ఆతిథ్యాన్ని చూపినందుకు (హెబ్రీయులకు 13:1, 2).

(1) వారిని ప్రయాణంలో ''సాగనంపడం'' అంటే, భోజనంతోను, అవసరతలు తీర్చడంతోను వారిని పంపమని అర్థం (1 కొరింథీయులకు 16:6; తీతు 3:13).

(2) అబద్ధాన్ని ఉపదేశించేవారిని మనం ప్రోత్సహించకూడదు (2 యోహాను 9–11); సత్యాన్ని ఉపదేశించేవారికి మనం సహాయపడాలి (లూకా 10:7; గలతీయులకు 6:6–10; 1 కొరింథీయులకు 9:7–11).

డి. ఆథిత్యం చేస్తూ ఉండాలని గాయును సవాలు చేశాడు (6బి–8 వచనాలు).

B. ప్రభువును సేవించుతూ నిరాశపడినవారిని మనం ఎరుగుదుము. మనం ఎల్లప్పుడు వారిని ప్రోత్సహించవలసియుంది!

II. దియొత్రెఫే అతిశయము (9, 10 వచనాలు).

A. సత్యాన్ని వ్యతిరేకించేవారిని ఖండించడాన్ని యోహాను నమ్ముతాడు.

1. క్రొత్త నిబంధన కాలంలో ప్రతి సభ్యుడు యితర సభ్యుని ప్రేమించి, ఆదరించడమంత అద్భుతంగా ఉందని ఆలోచించడానికి మనం శోధింపబడవచ్చు. కాని అది వాస్తవం కాదు. ప్రజలు ఎక్కడ ఉన్నా అక్కడ సమస్యలుంటాయి.

2. గాయు హాజరయ్యే స్థానిక సంఘంలో "ఎక్లెసియాస్టికల్ బుల్‌డోజర్" దియొత్రెఫే అనే పేరున ఒకడున్నాడు.

ఎ. అతడు "ప్రధానత్వం" కోరేవాడైయున్నాడు; అతడు మొదటివాడైయుండగోరాడు; తన సొంత యిష్టాన్ని నెరవేర్చుకోవాలని కోరతాడు (మత్తయి 18:1నుండి.; 20:25–28; 23:6).

బి. గాయువలె ఇతడు ఆతిథ్యం చేసేవాడు కాదు (లూకా 10:16 గమనించు). యోహాను మీద తప్పుడు నేరాలు మోపాడు మరియు అతనితో ఏకీభవించనివారిని తొలిగించడానికి సంఘ క్రమశిక్షణ పద్ధతిని వ్యక్తిగతమైన సాధనంగా వాడుకున్నాడు.

సి. "నేను వచ్చినప్పుడు వాడు చేయుచున్న క్రియలను జ్ఞాపకము చేసికొందును" అని యోహాను అన్నాడు.

B. దురదృష్టవశాత్తు, కొందరు “సంఘపు అధికారులులా” చెలామణి చేసికోవాలనుకుంటారు. ఒకసారి దియొత్రెఫే మీద క్రైస్తవ పత్రికలో ఒక వ్యాసం వచ్చింది. “దాన్ని వ్యక్తిగతమైన దాడిగా” ఎంచి 20 మంది సంఘ నాయకులు ఆ పత్రికకు చందా పంపడం మానివేసినట్టు ఆ సంపాదకుడు చెప్పాడు.
   1. దియొత్రెఫే స్వభావాన్ని మనం నీరు కారేలా చేయాలి (నిరాశపరచాలి).
   2. మనం దియొత్రెఫేవలె ఉండకుండా చూచుకోవాలి (మార్కు 10:44).

III. దేమేత్రియకు పొగడ్త (11, 12 వచనాలు).
   A. సత్య సాక్షులను మెచ్చుకొనుటను యోహాను నమ్మాడు.
      1. 9, 12 వచనాల్లో, సమస్య సంఘంలో ఉన్నప్పుడు, సమస్య ఏ ఉద్రిక్తతతో ఉత్పన్నమయ్యిందో అదే ఉక్రిక్తతతో మనం స్పందించవచ్చు. దీనివలన సంఘమనే శరీరం చీలికలైపోవడం మరియు క్రీస్తు ఉద్దేశానికి బాగుచేయలేని ముప్పు కలుగుతుంది. దీని ఫలితంగా “దియొత్రెఫేలా ఉండక దేమేత్రియులా ఉండండి” అని యోహాను అంటున్నాడు (11 వ.).
      2. సంచార సువార్తికుడైన దేమేత్రియు ఈ ఉత్తరాన్ని అందించి ఉండవచ్చు. అతడెవరైనా, అతని గూర్చి బహు నాణ్యమైన సంగతులు చెప్పబడ్డాయి: యోహానుచే మరియు అందరివలనను, సత్యమువలనను మంచి సాక్ష్యము పొందినవాడు (అంటే, అతని జీవితం సత్యము ననుసరించియుంది).
   B. ఈలాటి మెప్పును మనమును పొందునట్లు అతనివంటి జీవితాన్ని జీవించుదాం. ఎవరు యిట్టిదానికి పాత్రులో వారిని ఎల్లప్పుడు గుర్తించుదాం.

IV. యోహాను యొక్క ముందు రాతలు (13, 14 వచనాలు).
   A. “శీఘ్రముగా నిన్ను చూడ నిరీక్షించుచున్నాను” అని యోహాను అన్నాడు (సంగతులను చక్కపరుస్తాను; 10 వ. చూడు)!
   B. ఈ మధ్యలో, పరిస్థితిని బట్టి కలత చెందకుండునట్లు “నీకు సమాధానము కలుగును గాక.” నీకు స్నేహితులున్నారని జ్ఞాపకం చేసికో.

ముగింపు

సంఘంలో సమస్యలున్నప్పుడు, నేను సమస్యల్లో భాగాన్నా, పరిష్కారాల్లో భాగాన్నా? నేను గాయునా, దియొత్రెఫేనా, లేక దేమేత్రియునా?